టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

జూపూడి(ఇబ్రహీంపట్నం): ఇటీవలి కాలంలో వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరిన తురకా దుర్గారావు తన బంధువులు వారం తిరగకముందే ఆ పార్టీని వీడి సొంతగూడికి వచ్చేశారు. మైలవరం నియోజవకర్గ పార్టీ పరిశీలకులు కర్ర హర్షవర్ధన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి, మండల కన్వీనర్ బొంత సాంబశివరావు, దుర్గగుడి కమిటీ సభ్యుడు చింకా శ్రీనివాసరావు, కలతోటి కొండలరావు, బాణావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ సంస్థ)

ఇబ్రహీంపట్నం బ్రాంచి, విటిపియస్ రోడ్డు, సెక్యూరిటీ కాలనీ ఎదురుగా, ఇబ్రహీంపట్నం, యన్‌టిఆర్ జిల్లా. అ.కో-521456, Email: ubion0810274@unionbankofindia.bank

ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇబ్రహీంపట్నం బ్రాంచి శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్తిని అమ్ముటకు నిర్ణయించడమైనది. "ఆస్తి ఎక్కడ ఎలా ఉన్నదో " మరియు "అక్కడ అలానే " అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది : 12.06.2024 | ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేది : 12.06.2024

1 ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: (1) శ్రీమతి పఠాన్ సయ్యదా బాను (ఋణగ్రహీత), భర్త పఠాన్ మహబూబ్ ఖాన్, డి.నెం:22-6/1, మసీదు వీధి, వెస్ట్ ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్టీఆర్ జిల్లా - 521228. (2) శ్రీ పఠాన్ మహబూబ్ ఖాన్, డోర్ నెం.22-6/1, మసీదు వీధి, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్టీఆర్ జిల్లా-521228. (3) శ్రీ పఠాన్ మహబూబ్ ఖాన్, ఫ్లాట్ నం.215, 2వ అంతస్తు, సి-బ్లాక్, శ్రీ లక్ష్మీ నరసింహ , గృహాలు, గణేష్ టెంపుల్ దగ్గర, గాజులపేట, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం - 521456. (4) శ్రీమతి పఠాన్ సయ్యదా బాను (ఋణగ్రహీత), భర్త పఠాన్ మహబూబ్ ఖాన్, ఫ్లాట్ నెం.215,2వ అంతస్తు, సి-బ్లాక్, శ్రీ లక్ష్మీ నరసింహ హెూమ్స్, గణేష్ టెంపుల్ దగ్గర, గాజులపేట, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం - 521456.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఐటమ్‌నెం-1 : ఎన్టీఆర్ జిల్లా. ఇబ్రహీంపట్నం, ఎస్ఆర్‌ఓ. ప్రాంతం, కొండపల్లి, మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం ఆర్ఎస్ నెం.185/2,185/3,185/1బి. ఈ భూమిలో ఇబ్రహీంపట్నం సరిహద్దులో ఉన్న అన్ని సౌకర్యాలతో ఏ బి సి బ్లాక్‌లలో "శ్రీ లక్ష్మీ నరసింహ హెూమ్స్" పేరుతో ఒక అపార్ట్‌మెంట్ నిర్మించబడింది: తూర్పు : అవుల శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం : గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి, పడమర : కొంత భాగం రోడ్డు, వేగేండ్ల శివశంకర్ ఆస్తి, ఉత్తరం : గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి & రోడ్డు కొంత భాగం. షెడ్యూల్ ఐటమ్‌నెం-2 : ఎన్టీఆర్ జిల్లా. ఇబ్రహీంపట్నం ఎస్ఆర్‌ఓ. ప్రాంతం కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం, ఆర్ఎస్‌నెం.185/2, ఇబ్రహీంపట్నం వద్ద సమీపంలోని డోర్ నెం. 20-35 ఉన్న ఎకరాలు 1.15 సెంట్ల స్థలంలో ఉంది. దీని సరిహద్దులో ఉంది : తూర్పు : భీమిరెడ్డి కోటిరెడ్డి ఆస్తి, దక్షిణం: ఆస్తి గోగినేని అరుణాదేవి & ఇతరులు, పశ్చిమం: రోడ్డు కొంత భాగం, వేగేండ్ల శివశంకర్ ఆస్తి, ఉత్తరం: గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల్లో ఎకరాలు 1.15 సెంట్లు లేదా 5566 చ.గ.లు లేదా 4563.899 చ.మీ.ల భూమిలో అవిభక్త వాటా 36.00 చ.గ.లు లేదా 30.10 చ.మీ.

షెడ్యూల్ ఐటమ్‌నెం-3: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ లక్ష్మీ నరసింహ హెూమ్స్" సి బ్లాక్, 2వ అంతస్తు, ఫ్లాట్‌నెం.215 పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ ఇబ్రహీంపట్నం సరిహద్దులో ఉంది. తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం.214, దక్షిణం : ఆకాశానికి తెరవబడి, పశ్చిమం : ఆకాశానికి తెరవబడి, ఉత్తరం : కారిడార్. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల్లో 940 చ.అ.ల పునాది ప్రాంతం, 285 చ.అ.ల సాధారణ ప్రాంతం 100 చ.అ.ల కార్ పార్కింగ్ ప్రాంతం అన్ని సౌకర్యాలు & సౌలభ్యం హక్కులతో.

రూ.30,93,699/- (ముప్పై లక్షల తొంభై మూడు వేల ఆరు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ది.04.09.2023 నాటికి
రిజర్వుధర : రూ.27,97,000/- | ఈఎమ్‌డి : 2,79,700/-

2 ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: (1) శ్రీమతి పఠాన్ ఫర్హానా (ఋణగ్రహీత), భర్త పఠాన్ నజీర్, డోర్ నెం. 18-13-39ఏ, సయ్యద్ ఖాన్ వీధి, చిన్న బజార్, గుంటూరు, గుంటూరు జిల్లా-522003. (2) శ్రీ పఠాన్ మహబూబ్ ఖాన్, డోర్ నెం. 22-6/1, మసీదు వీధి, పశ్చిమ ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్ జిల్లా-521228. (3) శ్రీ పఠాన్ మహబూబ్ ఖాన్, ఫ్లాట్ నం.215, 2వ అంతస్తు, సి-బ్లాక్, శ్రీ లక్ష్మీ నరసింహ హెూమ్స్, గణేష్ టెంపుల్ దగ్గర, గాజులపేట, కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం-521456.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఐటమ్‌నెం-1 : ఎన్టీఆర్ జిల్లా. ఇబ్రహీంపట్నం ఎస్ఆర్‌ఓ ప్రాంతం కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం ఆర్ఎస్ నెం.185/2,185/3,185/1బి. ఈ భూమిలో ఇబ్రహీంపట్నంలో అన్ని సౌకర్యాలతో ఏ బి సి బ్లాక్‌లలో " శ్రీ లక్ష్మీ నరసింహ హెూమ్స్" పేరుతో ఒక అపార్ట్‌మెంట్ నిర్మించబడింది. తూర్పు : అవుల శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం : గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి, పడమర : కొంత భాగం రోడ్డు, వేగండ్ల శివశంకర్ ఆస్తి, ఉత్తరం : గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి & రోడ్డు కొంత భాగం. షెడ్యూల్ ఐటమ్‌నెం-2 : ఎన్టీఆర్ జిల్లా. ఇబ్రహీంపట్నం ఎస్ఆర్‌ఓ ప్రాంతం కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం ఆర్ఎస్ నెం.185/2, ఇబ్రహీంపట్నం వద్ద సమీపంలోని డి.నెం.20-35తో ఉన్న ఎకరాలు 1.15 సెంట్ల స్థలంలో సరిహద్దులో ఉంది. తూర్పు : భీమిరెడ్డి కోటిరెడ్డి ఆస్తి, దక్షిణం : ఆస్తి గోగినేని అరుణాదేవి & ఇతరులు, పశ్చిమం : రోడ్డు కొంత భాగం, వేగేంద్ర శివశంకర్ ఆస్తి, ఉత్తరం : గోగినేని అరుణాదేవి & ఇతరుల ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దులలో ఎకరాలు 1.15 సెంట్లు లేదా 5566 చ.గ.లు లేదా 4563.899 చ.మీ.ల భూమిలో అవిభక్త వాటా 36.00 చ.గ.లు లేదా 30.10 చ.మీ. షెడ్యూల్ ఐటమ్‌నెం-3: పైన పేర్కొన్న షెడ్యూల్‌లో ఇబ్రహీంపట్నంలో "శ్రీ లక్ష్మీ నరసింహా హెూమ్స్" సి బ్లాక్, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.319 పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్: తూర్పు : ఫ్లాట్ నెం.318 భాగం & ఓపెన్ టు స్కై , దక్షిణం : ఓపెన్ టు స్కై, పశ్చిమం : ఓపెన్ టు స్కై , ఉత్తరం : కారిడార్. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల్లో 940 చ.అ.ల పునాది ప్రాంతం, 285 చ.అ.ల సాధారణ ప్రాంతం 100 చ.అ.ల కార్ పార్కింగ్ ప్రాంతం అన్ని సౌకర్యాలు & సౌలభ్యం హక్కులతో.

రూ.30,92,069/- (ముప్పై లక్షల తొంభై రెండు వేల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) ది.04.09.2023 నాటికి
రిజర్వుధర:రూ.27,97,000/- | ఈఎమ్‌డి : 2,79,700/-

ఆస్తి అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in and https://www.ibapi.in నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్ నెం.9918509222.
బ్రాంచ్ మెయిల్ ఐడి : ubin0810274@unionbankofindia.bank నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 10.05.2024 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఇబ్రహీంపట్నం | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చారిత్రక పురి.. అభివృద్ధే గురి

ఐదేళ్లలో రూపురేఖలు మారిపోయిన కొండపల్లి

- 2021లో పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా రూపాంతరం
- దాదాపు రూ.80.16 కోట్లతో అభివృద్ధి పనులు
- మరో రూ. 207.35 కోట్లతో 67,515 మందికి సంక్షేమం
- విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట





కొండపల్లిలో నాడు - నేడులో అభివృద్ధి చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల భవనం ; కొండపల్లి బొమ్మల కళాకారులకు నిర్మించిన నూతన శిక్షణ భవనం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): దాదాపు 700 ఏళ్ల చరిత్ర కలిగి కొండపల్లి ప్రస్తుతం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోంది. 1956 నుంచి 2020 వరకు మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న కొండపల్లిని.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 2021 జనవరిలో ఇబ్రహీంపట్నం, కొండపల్లి జంట గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా ఏర్పాటు చేశారు. చరిత్రకు ఆనవాళ్లుగా కొండపల్లి ఖిల్లా, బొమ్మల పరిశ్రమ, విద్యుత్ వెలుగులు విరజిమ్మే నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్, కొండపల్లి ఇండస్ట్రియల్ డెవలప్ ఏరియా(ఐడీఏ) ఆప్మెల్ సంస్థ, దూరదర్శన్ కేంద్రం, రైల్వే స్లీపర్ల తయారీ సంస్థ, పట్టణ ఒడ్డున కృష్ణమ్మ పరవళ్లు ఈ ప్రాంతానికి తలమానికంగా నిలిచాయి. గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని కొండపల్లి.. ఈ ఐదేళ్లలో ప్రగతి పథాన పయనిస్తోంది.

విద్య, వైద్యం అద్భుతః..

ఐదేళ్ల కాలంలో విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. ఇప్పటికే రెండు పీహెచ్‌సీలు ఉన్న కొండపల్లిలో ప్రతి 30 వేల జనాభాకు ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం చొప్పున ఒక్కొక్కటి రూ.96.50 లక్షల చొప్పున రూ.1.93కోట్లతో రెండు అర్బన్ యూపీహెచ్‌సీలు నిర్మించింది. రూ.2 కోట్లతో బొమ్మల పరిశ్రమ అభివృద్ధి, ఎన్టీటీపీఎస్, ఐడీఏలో పనిచేసే అసంఘటిత కార్మికుల ఆరోగ్య ప్రయోజనాల కోసం రూ.54 లక్షలతో ఈఎస్ఐ వైద్యశాల నిర్మించింది. నాడు - నేడు పథకంలో రూ.6 కోట్లతో 14 పాఠశాలలు, ఏపీ గిరిజన గురుకుల బాలికల సంక్షేమ హాస్టల్, బీసీ గురుకుల సంక్షేమ బాలుర హాస్టల్ అభివృద్ధి చేశారు. జెడ్పీ బాలికల పాఠశాలలో జూనియర్ కళాశాల మంజూరు చేసి అదనపు గదులు నిర్మించింది. పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియాన్ని చేరువ చేసింది.

చేరువైన పాలన..

73,580 మంది జనాభా కలిగిన కొండపల్లిలో పరిపాలనా సౌలభ్యం కోసం 10 వార్డు సచివాలయాలు నిర్మించారు. 340 మంది వలంటీర్లు, 90 మంది సచివాలయ ఉద్యోగుల ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయి. ఐదేళ్లలో ప్రజల నుంచి 31,357 అర్జీలు స్వీకరించి 28,186 అర్జీలు పరిష్కరించారు. అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపునేస్తం, లానేస్తం, తదితర పథకాలు 73,580 మంది జనాభాలో 67,515 మందికి రూ.207.35 కోట్లు నగదు డీబీటీ ద్వారా అందాయి.

రూ.80.16 కోట్లతో అభివృద్ధి పనులు..

- గత ఐదేళ్లలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా విడుదలైన రూ.80.16 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.
- ఎస్సీ సబ్‌ప్లాన్ రూ.75 లక్షలతో ఆర్సీఎం కాలనీలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేశారు.
- ప్రభుత్వ నిధులు రూ.4 కోట్లతో 10 నూతన సచివాలయాలు నిర్మించారు. 14, 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్ రూ.10.70 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు జరిగాయి.
- ప్రభుత్వ నిధులు రూ.1.50 కోట్లతో పైప్‌లైన్ ఆధునీకరణ పనులు జరిగాయి.
- అమృత్ 0.2 నిధులు రూ.1.45కోట్లతో గజరాజు చెరువు, రూ.1.93 కోట్లతో రెండు వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, రూ.కోటితో 4 కమ్యూనిటీ భవనాలు నిర్మించారు.
- నాడు - నేడు పథకం నుంచి రూ.6 కోట్లతో 14 పాఠశాలలు, బాలికలు, బాలుర హాస్టల్స్ అభివృద్ధి చేశారు.
- రూ.54 లక్షలతో ఈఎస్ఐ వైద్యశాల నూతన భవన నిర్మాణం చేశారు.
- జగనన్న కాలనీల్లో రూ.1.50 కోట్లతో విద్యుత్ సదుపాయం కల్పించారు. 3,120 మందికి స్థలాలు కేటాయించగా, ఇళ్లు పూర్తి చేసిన 2,709 మందికి రూ.48.79 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది.
- ఇవికాక మరో రూ.63 కోట్లతో ఇంటింటికీ తాగునీటి పథకం పనులు టెండర్ దశలో ఉన్నాయి.

ఐదేళ్లలో రెట్టింపు అభివృద్ధి..



రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కొండపల్లి రూపురేఖలు మారాయి. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు ఉచితంగా పొందగలుగుతున్నారు. రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సదుపాయం మెరుగైంది. మరో ఐదేళ్లు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నా.

– డి.మల్లికార్జునరావు, స్థానికుడు, ఇబ్రహీంపట్నం

విద్య, వైద్య రంగాల్లో మార్పులు..



కొండపల్లి మునిసిపాలిటీ అయ్యాక విద్య వైద్య రంగాలు మెరుగుపడ్డాయి. రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక ఈఎస్ఐ వైద్యశాల నిర్మించారు. ఏ అనారోగ్య సమస్య వచ్చినా యూపీహెచ్‌సీల్లో వైద్య సేవలు, మెడికల్ టెస్ట్‌లు పక్కాగా నిర్వహిస్తున్నారు. నాడు - నేడులో భాగంగా చేసిన పాఠశాలల అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది.

– పచ్చిగోళ్ల పండు, స్థానికుడు, కొండపల్లి

ఎన్నికల బందోబస్తుకు సంసిద్ధం

- అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘా
- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అస్మి



కోనేరుసెంటర్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల బందోబస్తుకు పోలీసు యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తెలిపారు. అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఎవరైనా వ్యవహరిస్తే అటువంటి అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికలను పురస్కరించుకుని శనివారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో ఇప్పటికే ప్రత్యేక బలగాలు విధుల్లో ఉన్నాయన్నారు. జిల్లా పోలీసులతో పాటు మిలటరీ బలగాలు, రిటైర్డ్ పోలీసు అధికారులు, ఎక్స్ సర్వీస్‌మెన్‌ల సేవలను వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 2,611 కేసులు నమోదు చేసి, 10,026 మందిని బైండోవర్ చేశామన్నారు. 51 మందిపై నాన్ బెయిలబుల్ వారెంట్‌లు అమలు చేశామని తెలిపారు. జిల్లాలో 1686 పోలింగ్ కేంద్రాలు ఉండగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి నగదు, మద్యం, ఇతర సామగ్రి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి..

జిల్లాలో 2,172 మంది సిబ్బందిలో 2,064 మంది పోలీసులు పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎస్పీ తెలిపారు. 160 లైసెన్స్‌లు కలిగిన వ్యక్తుల నుంచి 133 ఆయుధాలను డిపాజిట్ చేశామని, మిగిలిన 27 బ్యాంకులు, ఇతర సెక్యూరిటీ ప్రాంతాల్లో ఉంచామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్నికల నియమావళిని ఉల్లంఘనపై 18 కేసులు నమోదు చేయటంతో పాటు రూ.7,23,17,075లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న రూ.94,30,467ల విలువైన మద్యాన్ని పట్టుకున్నామన్నారు. 464 కేజీల గంజాయితో పాటు రూ.1,69,93,843ల విలువ కలిగిన ఆభరణాలు, రూ.29,82,135ల ఖరీదు చేసే వివిధ రకాల వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తంగా 1,605 కేసులకు సంబంధించి రూ.10,56,90,810లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పోలింగ్ రోజున అల్లర్లు, అలజడులకు పాల్పడే వారిపై పూర్తి నిఘా ఉంచటంతో పాటు అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అలాగే భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును జిల్లా ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు



వేమిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న స్వామిదాసు

వేమిరెడ్డిపల్లి(విస్సన్నపేట): విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. వేమిరెడ్డిపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామిదాసు విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల్లో విశ్వసనీయతను సంపాదించారన్నారు. కాని చంద్రబాబు గతంలో ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం వల్లనే ఆయన ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయాడని చెప్పారు. ప్రజల నుంచి ఆదరణ బాగుందని చెప్పారు. స్థానికుడినైన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా, కేశినేని శ్రీనివాస్ (నాని)ని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ పంతంగి విజయకుమారి, ఎంపీటీసీ వి. సత్యనారాయణచారి, సొసైటీ అధ్యక్షుడు రాయల వెంకట సత్యనారాయణ, స్థానిక నాయకులు నెక్కళపు సుబ్బారావు, నెక్కళపు శివయ్య, సూరా వెంకట్రామయ్య, భూక్యా రాము పాల్గొన్నారు.

పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

పామర్రు: సాధారణ ఎన్నికల సందర్భంగా 77-పామర్రు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ శనివారం రాత్రి పరిశీలించారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆర్వో బి.శ్రీదేవి తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఆదివారం ఉదయం ఆయా అసెంబ్లీ నియోజవర్గాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వచ్చి పోలింగ్ మెటీరియల్ తీసుకుని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తారని చెప్పారు. పామర్రు నియోజకవర్గంలో 238 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రూట్లు, పోలింగ్ కేంద్రాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ సకాలంలో జరగాలని, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ఆహారం, కనీస వసతులు కల్పించాలని రిటర్నింగ్ అధికారికి కలెక్టర్ సూచించారు.

కొండపల్లిలో విస్తృత ప్రచారం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సార్వత్రిక ఎన్నికలు 2024 ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. చివరిరోజు పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, సర్నాల తిరుపతిరావును గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కొండపల్లి మున్సిపాల్టీలో పలు వార్డులతో పాటు మండలంలోని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి విస్తృత ప్రచారం

ఇబ్రహీంపట్నం: ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న వల్లభనేని నాగ పవన్ కుమార్ శనివారం ఇబ్రహీంపట్నంతోపాటు పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తనకు కేటాయించిన గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేపట్టనున్న అభివృద్ధి పనులను వివరించి స్థానిక సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు.

మంచి చేసేవారిని గెలిపించండి

నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థి మేకా ప్రతాప్ అప్పారావు



నూజివీడులో పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మేకా ప్రతాప్ అప్పారావు, నాయకులు

నూజివీడు: రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడులో శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీని నిర్వహించారు. ద్వారకా ఎస్టేట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల నుంచి కొప్పుల వెలమపేట, ఎంప్లాయీస్ కాలనీ మీదుగా కొనసాగింది. పలు కూడళ్లలో ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని చెప్పారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సి ఉందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసి పేదవర్గాల విద్యార్థులకు తెలుగు మీడియంతో పాటు ఇంగ్లిష్ మీడియంలో బోధనను అమలు చేస్తూ వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారని చెప్పారు. అనేక పథకాల ద్వారా పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందని తెలిపారు. చంద్రబాబు చెప్పేవన్నీ బూటకపు హామీలేనని, అధికారం కోసం ఆచరణకు సాధ్యం కాని వందలాది హామీలు ఇవ్వడం, అనంతరం వాటిని తుంగలో తొక్కడం చంద్రబాబు నైజమని విమర్శించారు. ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు రామిశెట్టి మురళీకృష్ణ, శీలం రాము, పగడాల సత్యనారాయణ, బసవా వినయ్, మేకల అనిల్‌కుమార్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరువూరులో సుధారాణి ఇంటింటి ప్రచారం



తిరువూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు తరఫున ఆయన సతీమణి సుధారాణి శనివారం తిరువూరు మెయిన్‌రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చీరాల సెంటర్ నుంచి బోస్ సెంటర్ వరకు దుకాణదారులను, వ్యాపారులను కలిసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. నమూనా బ్యాలెట్లను పంపిణీ చేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కంచర్ల ముత్యప్రసాద్, గజ్జల సీతారామారావు, సుతారి వెంకటకుమారి, అనుమోలు ముత్తారావు, దారా శ్రీనివాసరావు, దేవిశెట్టి బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు సోమవరపు సత్యనారాయణ, కొత్తూరు గంగాధర్, కొల్లిపర సుబ్బారావు, నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

నూజివీడు: ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామగ్రిని పంపిణీ చేసేందుకు రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ వై. భవానీశంకరి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని మైలవరం రోడ్డులో ఉన్న సారథి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఎన్నికల సామగ్రిని పీఓలకు, ఏపీఓలకు పంపిణీ చేయనున్నారు. నియోజకవర్గంలో మొత్తం 286 పోలింగ్ స్టేషన్లు ఉండగా, వీటిని 30 రూట్‌లుగా, 30 సెక్టార్‌లుగా విభజించి రూట్ ఆఫీసర్లను, సెక్టార్ ఆఫీసర్లను నియమించారు. 70 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు. ఈ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 2,38,981 మంది ఓటర్లుండగా.. వారిలో పురుషులు 1,18,104 మంది, మహిళలు 1,20,867 మంది, ఇతరులు 10 మంది ఉన్నారు. నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లు 60 ఉన్నట్లుగా గుర్తించి అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సామగ్రిని పోలింగ్‌స్టేషన్‌కు తరలించేందుకు గాను 60 బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందిని రిజర్వుతో కలిపి దాదాపు 1,750 మందిని నియమించారు. నియోజకవర్గంలో నాలుగు చోట్ల మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అల్పాహారం, భోజన వసతిని కల్పించారు. పోలింగ్ పూర్తయిన అనంతరం ఎన్నికల సామగ్రిని మాత్రం ఏలూరులోని సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అప్పగించాల్సి ఉంటుంది.

అందుబాటులో ఉంటా.. ఆదరించండి

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు కోరారు. శనివారం తిరువూరు మండలంలోని పెద్దవరం, మునుకుళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లుగా పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా నిధులు జమ కాకుండా తెలుగుదేశం పార్టీ కోర్టులకు వెళ్లి అడ్డుకుందని చెప్పారు. ఈబీసీ నేస్తం, చేయూత, ఆసరా, విద్యా దీవెన వంటి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నా తెలుగుదేశం పార్టీ కోర్టు ఉత్తర్వులు తెచ్చి పంపిణీని నిలిపివేయించిందని స్వామిదాసు ఆరోపించారు. కుట్రలు, కుతంత్రాలతో పేదల పొట్ట కొట్టే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉన్న పథకాలకూ గండికొట్టడమే కాక కొత్త పథకాలేవీ ప్రజలకు ఇచ్చే అవకాశం లేదని, గతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికలకు ముందే పేదలపై పెత్తనం చెలాయించాలని, వారి సంక్షేమాన్ని కాలరాయాలని చూస్తోందన్నారు. తాను అందరికీ అందుబాటులో ఉంటానని, ఆదరించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, సర్పంచులు అప్పారావు, కుమారి, ఎంపీటీసీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లిలో విస్తృత ప్రచారం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సార్వత్రిక ఎన్నికలు 2024 ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. చివరిరోజు పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కేశినేని నాని, సర్నాల తిరుపతిరావును గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు కొండపల్లి మున్సిపాల్టీలో పలు వార్డులతో పాటు మండలంలోని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి విస్తృత ప్రచారం

ఇబ్రహీంపట్నం: ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న వల్లభనేని నాగ పవన్ కుమార్ శనివారం ఇబ్రహీంపట్నంతోపాటు పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తనకు కేటాయించిన గాజుగ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేపట్టనున్న అభివృద్ధి పనును వివరించి స్థానిక సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు.

జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

- వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని
- ఎమ్మెల్యే అభ్యర్థి తిరుపతిరావుతో కలిసి ప్రచారం



కుంటముక్కలలో ప్రచారరథంపై నుంచి మాట్లాడుతున్న కేశినేని నాని, చిత్రంలో సర్నాల తిరుపతిరావు

వెల్వడం(మైలవరం): సీఎం వైఎస్ జగన్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావుతో కలిసి శనివారం ఉదయం ప్రచారం నిర్వహించారు. కేశినేని నాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలతో విత్తనాలు, ఎరువులు, మందులను రైతుల వద్దకే అందిస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారానే గ్రామాల్లో సమస్యలు పరిష్కరించుకుంటున్నారని చెప్పారు. 14 ఏళ్ల అధికారంలో ఉండి కూడా చంద్రబాబు చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారని తెలిపారు. మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ మీకు మేలు జరిగితేనే నన్ను ఆదరించాలని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే అన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా తనకు, విజయవాడ ఎంపీగా కేశినేని నానికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలకు బంగారు భవిష్యత్తు..

జి.కొండూరు: వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తే పేదలతో పాటు బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. మండల పరిధి కవులూరు, కుంటముక్కల గ్రామాలలో వైఎస్సార్ సీపీ మెలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావుతో కలిసి శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలన్నారు.

ప్రభుత్వ పాలనను ప్రజల గడప వద్దకు చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. టీడీపీకి ఓటు వేస్తే మరలా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే రోజులు వస్తాయని ఆరోపించారు. పేదలు అన్ని రంగాలలో ఎదగాలంటే వైఎస్సార్ సీపీకే ఓటు వేయాలన్నారు. సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత మిన్నగా కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. ఆదరించండి

తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు



పెద్దవరంలో ప్రచారం చేస్తున్న స్వామిదాసు

తిరువూరు: రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు కోరారు. శనివారం తిరువూరు మండలంలోని పెద్దవరం, మునుకుళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లుగా పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా నిధులు జమ కాకుండా తెలుగుదేశం పార్టీ కోర్టులకు వెళ్లి అడ్డుకుందని చెప్పారు. ఈబీసీ నేస్తం, చేయూత, ఆసరా, విద్యా దీవెన వంటి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నా తెలుగుదేశం పార్టీ కోర్టు ఉత్తర్వులు తెచ్చి పంపిణీని నిలిపివేయించిందని స్వామిదాసు ఆరోపించారు. కుట్రలు, కుతంత్రాలతో పేదల పొట్ట కొట్టే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉన్న పథకాలకూ గండి కొట్టడమే కాక కొత్త పథకాలేవీ ప్రజలకు ఇచ్చే అవకాశం లేదని, గతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికలకు ముందే పేదలపై పెత్తనం చెలాయించాలని, వారి సంక్షేమాన్ని కాలరాయాలని చూస్తోందన్నారు. తాను అందరికీ అందుబాటులో ఉంటానని, ఆదరించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, సర్పంచులు అప్పారావు, కుమారి, ఎంపీటీసీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సుధారాణి ఇంటింటి ప్రచారం



తిరువూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు తరఫున ఆయన సతీమణి సుధారాణి శనివారం తిరువూరు మెయిన్‌రోడ్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చీరాల సెంటర్ నుంచి బోస్ సెంటర్ వరకు దుకాణదారులను, వ్యాపారులను కలిసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. నమూనా బ్యాలెట్లను పంపిణీ చేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కంచర్ల ముత్యప్రసాద్, గజ్జల సీతా రామారావు, సుతారి వెంకటకుమారి, అనుమోలు ముత్తారావు, దారా శ్రీనివాసరావు, దేవిశెట్టి బాలకృష్ణ, వెలుగోటి విజయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు సోమవరపు సత్యనారాయణ, కొత్తూరు గంగాధర్, కొల్లిపర సుబ్బారావు పాల్గొన్నారు.